సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ

చిరాగ్‌పల్లిపోలీస్‌స్టేషన్ పరిధిలో చెక్‌పోస్టును పరిశీలిస్తున్న ఎస్పీ పారితోజ్ పంకజ్

ఎస్పీ పారితోజ్ పంకజ్

జహీరాబాద్, జూన్ 6 : పట్టణంలో నేరాలను నియంత్రించడంలో సీసీ కెమెరాలు దోహదపడుతాయని ఎస్పీ పారితోజ్ పంకజ్ అన్నారు. శుక్రవారం జహీరాబాద్ పట్టణంలోని పోలీస్‌స్టేషన్‌లో పిరమిల్ కంపెనీ సహకారంతో ఏర్పాటు చేసిన 93 సీసీ కెమెరాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఆధునిక సంకేతికతను కలిగి సీసీ కెమెరాలను పట్టణంలోని పలు ప్రధాన కూడళ్లు, రైల్వే స్టేషన్, బస్‌స్టేషన్, పట్టణంలోని ఎంట్రీ, ఎగ్జిట్‌లో ఏర్పాటు చేశారు. జహీరాబాద్ నియోజకవర్గంలోని జిల్లా, రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల గుండా నిషేధిత గంజాయి, రేషన్ బియ్యం అక్రమ రవాణా జరగకుండా నియంత్రించేందుకు అవకాశం లభిస్తుందన్నారు. నేరాలను నియంత్రణలో సీసీ కెమెరాల ప్రాధాన్యత చాలా కీలకంగా మారుతుందని పేర్కొన్నారు. అనంతరం మే 26న న్యాల్‌కల్ మండలంలోని రుక్మాపూర్‌లో హత్యకు గురైన బోరెంచ రాణెమ్మ కేసు ఛేదించి నేరస్తుడిని పట్టుకున్న జహీరాబాద్ రూరల్ సీఐ జక్కుల హనుమంతు, హద్నూర్ ఎస్సై చల్లారాజశేఖర్, క్రైం బ్రాంచ్ పోలీసులు ఓం దేవ్, అస్లాం, అనంద్, హరితేజ, పోలీసులు రాజశేఖర్, సుభాశ్, రవి కుమార్, సాయికుమార్, భరత్‌గౌడ్‌లను జిల్లా ఎస్పీ పారితోజ్ పంకజ్ అభినందించి, రూ. 10 వేల రివార్డును అందజేశారు. అనంతరం చిరాగ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని మాడ్గి గ్రామ శివారులోని అంతర్‌రాష్ట్ర చెక్‌పోస్టు వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్టును తనిఖీ చేశారు. బక్రీద్ సందర్భంగా ఇతర రాష్ట్రాల నుంచి గోవులను అక్రమంగా తరిలించకుండా వాహనాలను ముమ్మరంగా తనిఖీలు చేపట్టాలన్నారు. చిరాగ్‌పల్లి పోలీస్‌స్టేషన్‌ను సందర్శించారు. జహీరాబాద్ డీఎస్పీ సైదానాయక్, జహీరాబాద్ పట్టణ, రూరల్ సీఐలు శివలింగం, హనుమంతు, ఎస్సైలు కాశీనాథ్, ప్రభాకర్‌రావు, రాజశేఖర్, రాజేంధర్‌రెడ్డి, నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రేషన్ షాపు తనిఖీ

రేషన్ దుకాణం తనిఖీ చేస్తున్న కలెక్టర్ వల్లూరు క్రాంతి

సంగారెడ్డి, జూన్ 6 : ప్రభుత్వం పేదలకు ఒకేసారి మూడు నెలల రేషన్ సరుకులు పంపిణీ చేయడంతో రేషన్ షాపుల ముందు జనాలు గూమికూడి వరుసలో నిల్చున్నారు. శుక్రవారం పట్టణంలోని శాంతినగర్‌లో 41వ నంబర్ రేషన్ షాపును ఆకస్మికంగా కలెక్టర్ వల్లూరు క్రాంతి తనిఖీ చేశారు. వినియోగదారులకు మూడు నెలల సరుకులు ఒకేసారి ఇవ్వడంతో జనాలు పెద్ద సంఖ్యలో రేషన్ దుకాణం ముందు బారులుతీరారు. కార్డులు కలిగిన ప్రతి కుటుంబానికి సన్న బియ్యం అందజేయాలని, నెట్‌వర్క్‌లో జాప్యం జరిగితే అలస్యమైనా అందజేయాలని సూచించారు. ఇబ్బందులు రాకుండా ప్రతి ఒక్కరికీ రేషన్ సరుకులు పంపిణీ చేసి దుకాణాదారులు ఆదర్శంగా నిలవాలని కోరారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ మా ధూరి, ఆర్డీవో రవీందర్‌రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

కేసీఆర్ హయాంలోనే సంతోషంగా రైతులు

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు

కోహీర్, జూన్ 6 : కేసీఆర్ పాలనలో ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉన్నారని ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు అన్నారు. శుక్రవారం కోహీర్ పట్టణంలో ఫర్టిలైజర్ దుకాణాన్ని ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాణిక్‌రావు మాట్లాడుతూ కేసీఆర్ హయాంలో పార్టీలకు అతీతంగా రైతు బంధు, రైతు బీమా, రూ. లక్ష వరకు రుణమాఫీ చేశారని గుర్తు చేశారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం రుణమాఫీ సగం మంది రైతులకు కూడా చేయలేదని విమర్శించారు. రైతు భరోసా కూడా నాలుగు ఎకరాల వరకు ఉన్న రైతులకు కూడా పెట్టుబడి సాయం అందలేదన్నారు. ఇంత వరకు రైతు బీమా ఎల్ఐసీకి ప్రీమియం చెల్లించలేదన్నారు. రైతులు మృతిచెందినా బీమా లభించడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ పాలనలో కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు పథకాలు అందాయని వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే వెంట పీఏసీఎస్ చైర్మన్ మశ్చేందర్, పలు మండలాల బీఆర్ఎస్ అధ్యక్షుడు నర్సింహులు, తట్టు నారాయణ, వెంకటేశం, మాజీ సర్పంచులు వెంకట్‌రాంరెడ్డి, అశోక్, నాయకులు నాగరాజు, రాజు, నాగేశ్, రఘుపతిరెడ్డి, తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన మున్సిపల్ కమిషనర్

ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలుపుతున్న కమిషనర్

సంగారెడ్డి, జూన్ 6 : జిల్లా కేంద్రం గ్రేడ్-1 మున్సిపాలిటీ కమిషనర్‌గా శ్రీనివాస్ రెడ్డి నియమితులయ్యారు. శుక్రవారం మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యే చింతాప్రభాకర్‌ను కలిశారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. పట్టణ అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే కమిషనర్‌కు సూచించారు. పలు అంశాలపై ఎమ్మెల్యే కమిషనర్‌తో ప్రత్యేకంగా చర్చించారు.

నిజాయితీ ఉద్యోగులకు సత్కారం

మేనేజర్, కండక్టర్లను అభినందించిన డైరెక్టర్ సజ్జనార్

ఆర్టీసీ ఉద్యోగులను సన్మానించిన మేనేజింగ్ డైరెక్టర్ సజ్జనార్

సంగారెడ్డి, జూన్ 6 : ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం చేసే ప్రయాణికులు తమ విలువైన వస్తువులు బస్సులో వదిలిపెట్టి వెళితే కండక్టర్ బాధ్యత వహించి జాగ్రత్త పరిచి తిరిగి ఆట్టి వస్తువులను ప్రయాణికులకు అందజేసి ఉన్నతాధికారులతో అభినందించబడటం సంతోషకరమని డిపో మేనేజర్ ఉపేందర్ అన్నారు. శుక్రవారం నిజాయితీ చూపిన కండక్టర్ బసవరాజు, డిపో మేనేజర్ ఉపేంద్రలను హైదరాబాద్ ఆర్టీసీ బస్‌భవన్‌లో ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ సజ్జనార్ సత్కరించారు. వివరాల్లోకి వెళితే.. ఈ నెల 4న సంగారెడ్డి కొత్త బస్టాండ్ నుంచి బాన్సువాడకు బయలుదేరిన బస్సులో సిద్ధులు అనే ప్రయాణికుడు రూ.2.5 లక్షల నగదు, ల్యాప్‌టాప్ ప్రాజెక్టర్‌లను మర్చిపోయారు. అబస్సులో విధులు నిర్వహిస్తున్న కండక్టర్ బసవరాజు రూ.2.5 లక్షలు, విలువైన విద్యుత్ పరికరాలు మర్చిపోయిన సిద్ధులుకు జోగిపేటలో అందజేశారు. ఈ విషయాన్ని డిపో మేనేజర్‌కు వెంటనే సమాచారం అందించడంతో ప్రయాణికుడిని గుర్తించి అ వస్తువులు అప్పగించి ఔనత్యాన్ని చాటుకోవాలని కండక్టర్‌ను కోరారు. డిపో పరిధిలో నిజాయితీని చాటిన ఉద్యోగుల సమాచారం మేనేజింగ్ డైరెక్టర్ సజ్జనార్‌కు తెలియడంతో ఉద్యోగులను సన్మానించి నిజాయితీగా విధులు నిర్వహించాలని కోరారు.

మాజీ ఎమ్మెల్యే పరామర్శ

కల్హేర్ మండల పరిధిలోని ఖానాపూర్ కే గ్రామానికి చెందిన అబ్బెంద లక్ష్మయ్య మృతి చెందడంతో వారి ఇంటికి వెళ్లి శుక్రవారం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట మాజీ జడ్పీటీసీ నర్సింహారెడ్డి, నాయకులు గోపాల్‌రెడ్డి, మోహన్‌సాగర్ ఉన్నారు.

-కల్హేర్, జూన్ 6

చెరువు అలుగు కాల్వ పూడ్చివేతపై చర్యలు తీసుకోవాలి

అధికారులకు ఫిర్యాదు చేస్తున్న రైతులు

హత్నూర, జూన్ 6 : హత్నూర మండలం చింతల్ చెరువు గ్రామ శివారులోని పెద్దచెరువు అలుగు కాల్వను పూడ్చిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ గ్రామ రైతులు శుక్రవారం నీటిపారుదల శాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. పెద్ద చెరువు అలుగు కాల్వ పూడ్చడం ద్వారా రైతులకు నష్టం చేకూరుతుందన్నారు. పూడ్చిన అలుగు కాల్వలను తిరిగి తవ్వించి కాల్వ పూడ్చిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

మున్సిపల్ కార్మికులకు వైద్య పరీక్షలు

మున్సిపల్ కార్యాలయ ఆవరణలో కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న ఆరోగ్య వైద్య బృందం

జిన్నారం, జూన్ 6 : వంద రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బొల్లారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కార్మికులకు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ భవానీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం అధికారుల సమక్షంలో మున్సిపాలిటీలో పని చేసే 49 మంది పబ్లిక్ హెల్త్ వర్కర్లకు వైద్య సిబ్బంది ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఆర్వో నర్సింహులు, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు అలీ, నారాయణ, ప్రదీప్, కార్యాలయ సిబ్బంది మహేందర్, సునీత పాల్గొన్నారు.

పాస్‌పోర్ట్ పోయినది

మొహమ్మద్ బిలాల్ ఖురేషి, తండ్రి: మొహమ్మద్ ఖాజామియా, ఇంటి నెంబర్ 1-20, కాలబేమాల్ గ్రామం, న్యాల్కల్ మండలం, జహీరాబాద్ నుండి హైదరాబాద్ ఆర్టీసీ బస్సులో వెళ్లుచుండగా నా ఒరిజినల్ పాస్‌పోర్ట్ నెంబర్: C8326400 పోయినది. ఎవరికైనా దొరికినచో సంప్రదించండి:

Call on: 8184881284, 9550919781

సీఎంఆర్ఎఫ్‌తో పేదలకు భరోసా

మొగుడంపల్లిలో మహిళలకు సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

జహీరాబాద్, జూన్ 6 : అత్యవసర పరిస్థితుల్లో ప్రైవేటు దవాఖానల్లో చికిత్స పొందిన నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ ఎంతో భరోసానిస్తుందని బీఆర్ఎస్ మొగుడంపల్లి మండలాధ్యక్షుడు సంజీవ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక మండల కేంద్రంలో జహీరాబాద్ ఎమ్మెల్యే అదేశాల మేరకు మండలంలోని మన్నాపూర్‌కు చెందిన ప్రకాశ్‌కు మంత్రి సహాయ నిధి కింద మంజూరైన రూ. 2 లక్షల చెక్కులను అందజేశారు.

బక్రీద్ ఏర్పాట్ల పరిశీలన

ఈద్గామైదానంలో ఏర్పాట్లను పర్యవేక్షించిన డీఎస్పీ సత్తయ్యగౌడ్

సంగారెడ్డి, జూన్ 6 : బక్రీద్ పండుగకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. శుక్రవారం కలబ్‌గూర్ శివారులోని ఈద్గామైదానంలో ఏర్పాటు చేస్తున్న ప్రత్యేక శామియానాలు, మంచినీటి వసతి ఏర్పాట్లను డీ ఎస్పీ సత్తయ్యగౌడ్, ఇన్‌స్పెక్టర్ రమేశ్‌తో కలిసి పర్యవేక్షించారు. ప్రార్థనలు చేసుకునే సమయంలో ఎలాంటి అసౌకర్యం కలుగకుండా పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశామన్నారు. బక్రీద్‌ను పురస్కరించుకొని ముస్లింలు సోదరాభావంతో కలిసి మెలిసి వేడుకలు జరుపుకోవాలని, ముఖ్యంగా శాంతభద్రతలకు విఘాతం కలుగకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఉండాలని డిఎస్పీ సూచించారు. డీఎస్పీ వెంట ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సుమన్ కుమార్ ఉన్నారు.

మొక్కలు నాటుదాం.. పర్యావరణాన్ని రక్షిద్దాం

దోమడుగు పారిశ్రామికవాడలో పర్యావరణాన్ని రక్షించాలని ర్యాలీ నిర్వహిస్తున్న కార్మికులు

గుమ్మడిదల, జూన్ 6 : పర్యావరణాన్ని రక్షించడానికి ప్రతి ఒక్కరూ కంకణబద్ధులు కావాలని న్యూలాండ్ ల్యాబరేటరీస్ పరిశ్రమ ప్రతినిధి రాజాజగన్నాథ్ పిలుపు నిచ్చారు. శుక్రవారం దోమడుగు పారిశ్రామికవాడలోని న్యూలాండ్ ల్యాబరేటరీస్ పరిశ్రమకు చెందిన యజమాన్యం, కార్మికులు సంయుక్తంగా పర్యావరణ దినోత్సవంలో బొంతపల్లి కమాన్ వరకు భాగంగా భారీసంఖ్యలో గ్రీన్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం రెండువేల మొక్కలను నాటారు. అనంతరం పర్యావరణంపై అవగాహన కలిగించారు. న్యూలాండ్ పరిశ్రమ ప్రతినిధులు సీహెచ్.రవి, పీ.మదన్ చారి, శ్రీహర్ష, మధు బాబు, కార్మికులు పాల్గొన్నారు.

ఉద్యాన పంటల సాగుకు రైతులు మొగ్గుచూపాలి

నాగల్‌గిద్ద, జూన్ 6 : రైతులు సేంద్రియ ఎరువులతో సాగు చూస్తే అధిక దిగుబడి అర్జించవచ్చని ఇనిస్టిట్యూట్ ఆఫ్ మిలెట్ రీసెర్చ్ హైదరాబాద్ శాస్త్రవేత్తలు సాయి ప్రియంక, స్నేహలత, రాజేంద్రకుమార్, డాక్టర్ కైలాష్, మౌనిక రెడ్డి, సూచించారు. వికసిత కృషి సంకల్ప్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని గుర్‌సింగ్ తండా, షేరితండా, మున్యానాయక్‌తండా, ఇరక్‌పల్లిలో శుక్రవారం రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యాన పంటపై రైతులు దృష్టి సారించాలన్నారు. పంట వివరాలు వాటిపై అందిస్తున్న సబ్సిడీ గురించి తెలియజేశారు. ఏఈవో స్రవంతి, రైతులు పాల్గొన్నారు.

బొల్లారంలో పీసీబీ టాస్క్ ఫోర్స్ బృందం పర్యటన

వ్యర్థ జలాల శాంపిల్స్ చూపుతున్న అధికారి

జిన్నారం, జూన్ 6 : పీసీబీ స్పెషల్ టాస్క్ ఫోర్స్ బృందం సభ్యులు రాష్ట్ర పీసీబీ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శుక్రవారం బొల్లారం పారిశ్రామిక వాడలోని లక్ష్మీ నగర్ తోపాటు పలు ప్రాంతాల్లో పర్యటించారు. రెండు నెలల కింద ఐఎన్టీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు లక్ష్మిరెడ్డి రసాయన పరిశ్రమలు విచ్చలవిడిగా బహిరంగ ప్రదేశాల్లోకి రసాయన వ్యర్థ జలాల విడుదలతో భూగర్భ జలాలు కలుషితమవుతున్నాయి అంటూ రాష్ట్ర పీసీబీ కార్యాలయంలో మెంబర్ సెక్రటరీకి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు స్పెషల్ టాస్క్ ఫోర్స్ బృందం సభ్యులు యశ్వంత్, ఏఈ రామప్ప పారిశ్రామికవాడలోని పలు ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించి, కాలుష్య జలాల శాంపిల్స్‌లను సేకరించారు. ల్యాబ్ లో పరీక్షించిన అనంతరం రిపోర్టుల ఆధారంగా భూగర్భ జలాలను కలుషితం చేస్తున్న పరిశ్రమలపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు వెల్లడించారు.

సమస్యల పరిష్కారానికే భూ భారతి

అమీన్‌పూర్: అర్జీలు స్వీకరిస్తున్న తహసీల్దార్

అమీన్‌పూర్/కంది/పటాన్‌చెరు, రూరల్, జూన్ 6 : అమీన్‌పూర్ తహసీల్దార్ వెంకటేశ్ మున్సిపల్ పరిధిలోని సుల్తాన్‌పూర్‌లో శుక్రవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. డిప్యూటీ తహసీల్దార్ హరిచంద్ర ప్రసాద్ ఆర్ ఐరఘునాథరెడ్డి, శ్రీమాన్, రాజు పాల్గొన్నారు. పటాన్‌చెరులోని భానూర్, నందిగామ గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు జరిగాయి.

జిన్నారంలో

జిన్నారం,జూన్ 6 : తహసీల్దార్ దేవదాస్ బృందం, మాదారంలో డిప్యూటీ తహసిల్దార్ మల్లికార్జున్ బృందాల రెవెన్యూ సదస్సులను నిర్వహించారు.

సదాశివపేటలో..

సదాశివపేట,జూన్ 6 : మండల పరిధిలోని మెలిగిరిపేటలో భూ భారతి రెవెన్యూ సదస్సును నిర్వహించారు. తహసీల్దార్ సరస్వతీ పాల్గొన్నారు.

సంగారెడ్డిలో..

సంగారెడ్డి ,జూన్ 6 : సంగారెడ్డి కొత్తాపూర్‌లో తహసీల్దార్, మహ్మద్‌షాపూర్ తండాలో నాయబ్ తహసీల్దార్ల ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఆయా గ్రామాల్లో రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలపై తహసీల్దార్ జయరామ్ దరఖాస్తులు తీసుకున్నారు.

ఘనంగా పర్యావరణ దినోత్సవం

సంగారెడ్డి కలెక్టరేట్, జూన్ 6 : ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలను శుక్రవారం స్థానిక తారా ప్రభుత్వ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో ఎన్ఎస్ఎస్ వలంటీర్లు మొక్కలు నాటారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో చేపట్టిన ఏక్ పేడ్ మాకే నామ్ కార్యక్రమంలో భాగంగా కళాశాలలో హరిత హారం నిర్వహించారు.

ఉద్యోగికి సన్మానం

సంగారెడ్డి కలెక్టరేట్, జూన్ 6: జిల్లా ముఖ్య ప్రణాళిక కార్యాలయంలో పని చేస్తున్న సహాయ సంచాలకుడు డి వెంకట రమణకు ఉప సంచాలకులుగా ప్రమోషన్‌పై హైదరాబాద్‌కు బదిలీ అయ్యింది. ఈ మేరకు శుక్రవారం కలెక్టరేట్‌లోని ప్రణాళిక కార్యాలయంలో వెంకట రమణకు జిల్లా గెజిటేడ్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.

డివిజన్ సమస్యలు పరిష్కరించాలి

కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి

డివిజన్ సమస్యలపై జోనల్ కమిషనర్‌కు వినతి పత్రాన్ని అందజేస్తున్న కార్పొరేటర్

రామచంద్రపురం, జూన్ 6 : భారతి నగర్ 111 డివిజన్లో కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి జోనల్ కమిషనర్ హేమంత్‌తో కలిసి పర్యటించారు. పలు కాలనీల్లో నెలకొన్న సమస్యలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ఎల్ఐజీ మెయిన్ రోడ్ నుంచి మ్యాక్స్ సొసైటీ కాలనీ అంబేద్కర్ విగ్రహం వరకు నల్ల కనెక్షన్ ఇవ్వాలని, గుంతల భయంగా మారిన రోడ్డును సీసీ రోడ్డు మంజూరు చేయాలని, మాక్స్ సొసైటీ కాలనీ కమ్యూనిటీ హాల్ పనులకు నిధులు మంజూరు చేయాలని జోనల్ అధికారిని కార్పొరేటర్ కోరారు. సమస్యల పరిష్కారంపై జోనల్ కమిషనర్ సానుకూలంగా స్పందించి హామీ ఇచ్చారు. డిప్యూటీ కమిషనర్ సురేశ్ ఇంజినీరింగ్ ఎస్ఈ శంకర్, దేవేందర్ ఏఈ ఫైజల్ మెడికల్ ఆఫీసర్ విజయ్ రావు కాలనీ అధ్యక్షుడు, సర్కిల్ డివిజన్ బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

లారీ ఆటో ఢీ.. ఇద్దరు మృతి

సదాశివపేట, జూన్ 6 : లారీ ఆటో ఢీకొని ఇద్దరు యువకులు మృతి చెందారు. ఈ ఘటన మండల పరిధిలోని కంబాలపల్లి చౌరస్తా వద్ద శుక్రవారం చోటు చేసుకున్నది. పోలీసుల కథనం ప్రకారం.. కొండాపూర్ మండలం సైదాపూర్ తండాకు చెందిన అభిషేక్ (13),సాయికిరణ్ (22) సదాశివపేట వైపు నుంచి ఆటోలో మామిడిపండ్లను తీసుకెళ్తున్నారు. కంబాలపల్లి చౌరస్తా వద్దకు రాగానే ఎదురుగా వస్తున్న లారీ, ఆటో ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఆటో నుజ్జునుజ్జు అయ్యింది. దీంతో ఆటోలో ప్రయాణిస్తున్న అభిషేక్, సాయికిరణ్ అక్కడికక్కడే మృతిచెందారు. విషయం తెలుసుకున్న సీఐ మహేశ్‌గౌడ్ సంఘటన స్థలాన్ని చేరుకుని వివరాలను సేకరించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం సదాశివపేట ప్రభుత్వ దవాఖానకు తరలించి, కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వర్షాలు కురిసిన తర్వాతే విత్తనాలు వేయాలి

మండల వ్యవసాయాధికారి సారికరెడ్డి

భూములను పరిశీలిస్తున్న మండల వ్యవసాయాధికారి సారికరెడ్డి

రాయికోడ్,జూన్ 6 : రైతులు తొందరపడి విత్తనాలను వేయకూడదని మండల వ్యవసాయాధికారి సారికరెడ్డి సూచించారు. శుక్రవారం మండల కేంద్రమైన రాయికోడ్ గ్రామ శివారులో పంట భూములను పరిశీలించారు. విస్తారంగా వర్షాలు కురిసిన తర్వాతే విత్తనాలను నాటుకోవాలన్నారు. పొడి మట్టిలో విత్తనాలను వేయకుడాదన్నారు. ఆమె వెంట ఏఈతో భవానీ ఉన్నారు.

బడీడు పిల్లలు బడిలో ఉండాలి

పటాన్‌చెరు రూరల్ : ప్రచార కరపత్రాలను విడుదల చేస్తున్న డీఈవో వెంకటేశ్వర్లు

వట్‌పల్లి : పోతులబోగుడలో అవగహన ర్యాలీ నిర్వహించిన ఉపాధ్యాయులు

పటాన్‌చెరు రూరల్, జూన్ 6 : ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతున్నదని జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం పటాన్‌చెరు మండలం ఇంద్రేశంలో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో డీఈవో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల ప్రచార కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు. సీఎంవో వెంకటేశం, మండల విద్యాధికారి నాగేశ్వర్ నాయక్, ఏఎపీసీ చైర్మన్ బండి శాంతి, మాజీ చైర్మన్ పురుషోత్తం, మాజీ సర్పంచ్ బండి శంకర్, మాజీ ఉప సర్పంచ్ శివకుమార్, మాజీ వార్డు సభ్యులు పాల్గొన్నారు.

వట్‌పల్లిలో..

వట్‌పల్లి, జూన్ 6 : బడీడు పిల్లలు బడిలో చేర్పించాలని ఉపాధ్యాయులు కోరారు. మండలంలోని వివిధ గ్రామాల్లో శుక్రవారం బడిబాట జోరుగా కొనసాగించారు.

గుమ్మడిదలలో..

గుమ్మడిదల, జూన్ 6 : సర్కారు బడికి రండి నైపుణ్యం గల ఉపాధ్యాయులతో నాణ్యమైన విద్యను అభ్యసించండి అంటూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. మున్సిపల్ పరిధిలో ర్యాలీగా తిరుగుతూ తమ సర్కారు పాఠశాల ప్రత్యేకతలను చిన్నారుల తల్లిదండ్రులకు వివరించారు. ప్రైవేటు పాఠశాలకు పంపించి డబ్బును వృథా చేసుకోవద్దని సూచించారు.

కందిలో..

కంది, జూన్ 6 : ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించనున్నట్లు కంది మండల విద్యాధికారి జోగప్ప అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని పిలుపు నిచ్చారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా ఎద్దుమైలారంలో గ్రామ సభ నిర్వహించారు.

పుల్కల్‌లో..

పుల్కల్, జూన్ 6 : బడీడు పిల్లలను బడిలో చేర్పించాలంటూ మండల కేంద్రం పుల్కల్‌లో ఉపాధ్యాయులు బడిబాట ర్యాలీ చేపట్టారు. మండల విద్యాధికారి శంకర్ పాల్గొన్నారు. మండలంలోని ఇసోజిపేటలో ఏర్పాటు చేసిన బడి బాట గ్రామ సభలో గ్రామస్తులకు అవగాహన కల్పించారు. నాయబ్ తహసీల్దార్ సతీష్ కుమార్, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ప్రైవేట్‌కు దీటుగా బోధన

రాయికోడ్, జూన్ 6 : ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన విద్య బోధన జరుగుతుందని రాయికోడ్ మండల విద్యాధికారి మణెయ్య తెలిపారు. శుక్రవారం మండల కేంద్రమైన రాయికోడ్ లో బాడిబాటలో భాగంగా ఇంటింటికీ తిరుగుతు ప్రచారం నిర్వహించారు.

రాయికోడ్ : ప్రచారంలో విద్యాధికారి మణెయ్య

ప్రభుత్వ బడులపై నమ్మకం కలిగిద్దాం

జిన్నారం, జూన్ 6: ప్రభుత్వ బడులపై నమ్మకం కలిగిద్దామని జిన్నారం ఇన్చార్జి ఎంఈవో కుమారస్వామి తెలిపారు. ఇన్చార్జి ఎంఈవో ఆదేశాల మేరకు.. శుక్రవారం జిన్నారం మండలంలోని చెట్ల పోతారం, బొల్లారం మున్సిపాలిటీ అర్బన్ పాఠశాల, నల్తూరు ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు బడిబాట ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న నాణ్యమైన విద్య వసతులు సౌకర్యాలను వివరించారు. ప్రభుత్వ బడులపై తల్లిదండ్రులకు నమ్మకం కలిగించాలని ఇన్చార్జి ఎంఈవో ఉపాధ్యాయులకు సూచించారు.

త్యాగానికి ప్రతీక బక్రీద్

శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

సంగారెడ్డి, జూన్ 6 : త్యాగానికి ప్రతీకగా జరుపుకొనే బక్రీద్(ఈద్ ఉల్ అజ్) పండుగ సందర్భంగా ఎమ్మెల్యే చింతాప్రభాకర్ శుక్రవారం ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. జీవితంలో ఎదురయ్యే సమస్యలకు భయపడకుండా దేవుడిపై విశ్వాసంతో సన్మార్గంలో జీవనం సాగించాలని బక్రీద్ మానవాళికి గొప్ప సందేశాన్ని ఇస్తుందని ఎమ్మెల్యే సూచించారు.

రాయికోడ్ తహసీల్దార్‌గా ఆశాజ్యోతి

రాయికోడ్, జూన్ 6 : రాయికోడ్ తహసీల్దార్‌గా ఆశాజ్యోతి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు తహసీల్దార్‌గా విధులు నిర్వహించ